

# ఆకలి

## వేలూరి ఉష.శ్రీ

అసలు విషయానికి అడ్రసు ఇది . . .

"కేరాఫ్ ఆకలి . . . .
కనిపించరాని వీధి . . .
శ్మశానం రోడ్డు . . . .
. . . . . . . . ."

మీరు సరిగ్గా గమనిస్తే—అడ్రసు నాలుగో వరుసలో ఖాళీ వదలబడి ఉంది.. నిజానికి అక్కడ విశాల భారతంలో 'ఫలానా' అని నేను చెప్పవలసిన ఊరిపేరుండాలి. ఆ ఊరు 'ఫలానా' అని చెప్పలేనే ఉంది. కానీ —

'కానీ' అడ్డు వచ్చిందని కాదు కానీ, ఈ కథంతా చదివిన తరవాత, 'ఆ చోటు మాకూ తెలుసు' అని మీలో ఏ ఒక్కరికైనా అనిపిస్తుందేమో తెలుసుకోవాలన్న చిన్న కుతూహలం. అంతే! అందుకే అక్కడ అలా ఖాళీ వదిలేశాను.

అక్కడే ... సరిగ్గా పై అడ్రసున్న చోట—

ఒక జత ఆకలి కళ్ళకు పది అడుగుల దూరంలో—

ఆకలికి దివ్యౌషధంలా — కన్పిస్తున్నది ఒక ఎండు విస్తరి.

వచ్చినవాడు ఎంత మంచివాడో, ఎంత వెడుపు పెంచాడో తెలుసుకునేటందుకు, అతగాడి కిష్టమైనవనుకున్నవన్నీ చేర్చి, కాస్తంత ఎత్తుగా ఉన్న రాతి మీద ఉంచారు ఆ విస్తరిని.

ఆ విస్తరిని పంచభూతాలకు నైవేద్యం పెట్టి కాకులు వచ్చి అందుకుంటాయో లేదో చూసిపోవాలన్న సంప్రదాయాన్ని కాదనలేక అల్లంత దూరాన కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. ఆ

కాపీ ఇద్దరం కలిసి ఇంటికి వస్తే—చూసి సహించే సహృదయం ఆయన కేదీ?.... ఆయనలో మంచి తనం రోజు రోజుకీ చచ్చిపోతూంది... కొండంత అండగా ఆయన ఉంటారనుకుంటే . . . ఆయనకే అనుమానం వస్తే . . . ఇంక ఎవరికి చెప్పుకోను?.... ప్చ్.... ఏమిటో.... ఏ అలికిడీ లేదు ఇక్కడ.. ఒంటరిగా... చీకట్లో.... భయం భయంగా.... ఎదురుగా వాడెవడో వస్తున్నాడు. తూలుతూ నడుస్తున్నా డేమిటి? ... అమ్మో! వాడు . . . వాడికి దూరంగా వెళ్ళిపోవాలి...ఏమిటో గుండెల్లో దడగా ఉంది... భయం... ఇల్లు క్షేమంగా చేరగలనో, లేదో.......'

'భయం' గుండె పీక నొక్కుకుంటూ వస్తూంది.

మాగన్నుగా తెరచి మూస్తున్న కళ్ళు మగతగా మూసుకున్నాయి— మూసి మూసి అలిసి పోయి నట్లు.

"అబ్బా!.. వదులు!.. వదులు!.. అయ్యో...వద్దు వద్దు.... ఛీ.... ఛీ.... వదులు వదలమంటోంటే. అమ్మా.... వదులు...నన్ను చంపకు.. పీక విరుగుతుంది... వదులు..... నీకు దణ్ణం పెడతాను... నన్ను వదిలేయ్... అయ్యో.... అబ్బా...." అసహాయత ఏడుస్తూంది.

మాగన్నుగా మూసుకుంటున్న కనురెప్పలు ఆక్రందన విని తెరుచుకున్నాయ్ ... తెరచిన కళ్ళకి ఎదురుగా—పెనుగులాడుతున్న రెండు మానవాకారాలు!...... పశుబలం అబలను ఆక్రమించాలని ప్రయత్నిస్తూంది.. అబల అసహాయంగా విలపిస్తూంది.

'హోయమ్మో... ఎట్ల గుంజుతున్నడో... గుడుంబ తాగినట్లున్నది. ఆ యమ్మను చంపుక తినేటట్లనే ఉన్నాడు.... పీకలాక్కుంటు చేరిండు... హోయమ్మో... ఆ రాయెత్తి అట్ల కొట్టినంపు!.... దెబ్బకు సచ్చేటట్లు కొట్టు మల్ల!... నన్ను కూడా ఒకడు గిట్లనే చేసిండు.. అప్పుడు తెలివిలేక ఆడిసేతుల్లనే 'బేహోష్' అయిన. అడు నన్ను పాడుచేసి పారిపోయిండు... అప్పట్నించె పిచ్చిదాని లెక్క ఈడ పడున్న... అమ్మో.... అడు నిన్ను బతకనిచ్చేటట్లు లేడు. . నేను వస్తే ....... నన్ను చంపుతాడేమో.... ?. ... నేను పిలవలేను. హోయమ్మో... నిన్ను పాములెక్క చుట్టుకుంటున్నడు.... ఇంగ ఊకోను.. నేనొస్తున్న ... ఏడవకే అమ్మా... ఏడుపుకు కటికోళ్ల మనసు కరగదే నా తల్లి... నేనె వస్త.... నేనె చంపుత ఆతన్ని... నీకు సేతగాదు...నే నొస్తున్న...'

ఎండిన ఆకులు నలిగిపోతూ చెదిరిపోయినాయి..

ఒక ఆకలిని మరొక ఆకలి చేజిక్కించుకుంది. రెండు చేతుల్లోని పిచ్చిబలంతో, అందనంత ఎత్తున్న వాడి జుట్టును అందిపుచ్చుకుని వెనక్కి లాగిన విసురుకి తను పడిపోయింది... కొండరాళ్ళమీద!...పడిన వాటుకి బరువైన రాయి దొర్లివచ్చి ఎండిన గుండెల సడిని ఆపితే—ఆ గుండెలమీద పడిన తాలూకు కాలి తాకిడికి మరొక రాయి వాడి కడుపు మీద పడింది . . . ఆ పోటుకి వాడు పిచ్చిదాని మీద పడిపోయాడు. ఎండిన గుండె స్పందనను ఆపిన రాయే వాడి తలనూ

# వైద్య విజ్ఞానం

## కీళ్ళు

కీలకమైన స్థానం కుదిరే కీలు (జాయింట్).

రెండు ఎముకలు కలిసే సంధి స్థానంలో కీలు ఏర్పడుతుంది. మన శరీరంలో 230 కీళ్ళు ఉన్నాయి. ఈ కీళ్ళు ముఖ్యంగా రెండు రకాలు. కొన్ని కదలని కీళ్ళు (ఇమ్మూవబుల్ జాయింట్స్). మరికొన్ని కదిలే కీళ్ళు (మూవబుల్ జాయింట్స్).

కదలని కీళ్ళు ముఖం, కపాలం, తుంటి మొదలైన భాగాలలో ఉన్నాయి. ఈ ఎముకల సంధులలో సందులు బొత్తిగా లేకుండా బల్ల చెక్కల లాగా బిగుసుకుని ఉంటాయి. ఒక ఎముక రంపపు టంచులు రెండవ ఎముక అంచుల పళ్ళ సందులలోకి చొచ్చుకు పోయి గట్టిగా బిగుసుకుని ఉంటాయి. కదలని కీళ్ళను సైనార్థ్రోసిస్ అంటారు.

కదిలే కీళ్ళు చాలా ఉన్నాయి. ఇవి చాలా రకాలుగా కూడా ఉన్నాయి. వీటిలో అవసరమైన కదలికలను బట్టి వీటి నిర్మాణం మారుతుంది. కీలు దగ్గర కలిసే ఎముకల కొనలలో రబ్బరు లాంటి మెత్తని పదార్థం ఉంటుంది. దీనిని మృదులాస్థి (కార్టిలేజి) అంటారు. ఇది నున్నగా, గాజులా పారదర్శకంగా ఉండి, స్థితి స్థాపక శక్తి కలిగి ఉంటుంది. కీళ్ళ కదలికలలో ఎముకలు తొలగకుండా ఉండటానికి ఇవి నారలాంటి సాగే త్రాళ్ళతో బంధింపబడి ఉంటాయి. వీటిని అస్థిబంధకాలు (లిగమెంట్స్) అంటారు. చలన క్రియలో రెండు ఎముకల కొనలకు రాపిడి లేకుండా ఉండటానికి వీటి చుట్టూ పల్చని, మెత్తని పొర ఉంటుంది. దీని పేరు సైనోవియల్ మెంబ్రేన్. ఈ పొరకు రెండు మడతలు ఉంటాయి. ఈ రెండు మడతల మధ్య ఒక ద్రవం ఉంటుంది. దీనిని సైనోవియల్ ఫ్లూయిడ్ అంటారు. ఈ పొరల మధ్య సంధికోశం (సైనోవియల్ కాప్స్యూల్) ఉంటుంది.

కదిలే కీళ్ళు అనేకరకాలు. ఈ కీళ్ళలో సాధ్యపడే చలనాలను బట్టి వీటిని విభజిస్తారు.

కొన్ని కీళ్ళు ఒక వైపు మాత్రమే చలనం కలిగి ఉంటాయి. మోకాలు వెనకాలకు మాత్రమే ఒంగుతుంది. అది ముందుకు వంగ గలిగితే మనిషి స్థిరత్వానికి ప్రమాదం వాటిల్లుతుంది కదా? అలాగే వేళ్ళ కీళ్ళు కూడా ఒక దిశలో మాత్రమే వంగే దానికి వీలు ఉంది. మోచేతి కీలు కూడా దాదాపు మోచెయ్యి ముందుకే గాని వెనక్కి వంగదు. ఇలాగ ఒక్క వైపు మాత్రమే వంగగల కీళ్ళను మడతబందు కీళ్ళు (హింజి జాయింట్స్) అంటారు.

బిషన్‌సింగ్ బేడీ బౌలింగ్ చేస్తూ ఉంటే అతని చెయ్యి ఎలా తిరుగుతుందో చూడండి. సర్కస్ ఫీట్స్ చేసే సరోజ కాళ్ళు ఎలా అన్ని వైపులకూ తిరుగుతాయో చూశారా? అలా తిరగటానికి కారణం భుజంకీలూ, తుంటికీలూ నిర్మాణంలోని వైశిష్ట్యమే. ఒక గిన్నెలో ఒక బంతిని వేసి చూడండి. ఆ బంతి ఎలా తిరుగుతుందో? ఈ రెండు కీళ్ళలోనూ అమరికే ఉండటం మూలాన వీటిని బంతి గిన్నె కీళ్ళు (బాల్ అండ్ సాకెట్ జాయింట్స్) అంటారు.

భరతనాట్యం చేసేటప్పుడు వైజయంతి మాల మెడ ఎలా తిరుగుతుందో చూశారా? కూచిపూడి నృత్యం చేసే వేదాంతం సత్యనారాయణ మెడ ఎలా తిరుగుతుందో చూశారా? మెడలో బొంగరపు కీలు ఉంది (పివట్ జాయింట్)— అందువల్లనే మెడమీద తల అలా బొంగరంలా తిరగ గలుగుతోంది. మోచేతి క్రింద ఉండే రెండు ఎముకల తలల మధ్య ఇలాంటి బొంగరపు కీలే ఉంది. కాబట్టి మోచేతి క్రిందిభాగంలో చెయ్యి బొంగరంలా తిరగ గలుగుతున్నది.

మణికట్టులోనూ, వెన్నుపూసల మధ్య జారే కీళ్ళు (గ్లైడింగ్ జాయింట్స్) ఉన్నాయి. నాణాలను ఒక దొంతిగా — ఒక దాని మీద ఒకటి పేర్చి, ఆ దొంతిని కదిలించినప్పుడు అవి ఒకదాని మీద ఒకటి ఎలా జారుతాయో ఈ కీలులో ఎముకలు అలా జారుతుంటాయి.

మానవుడి శరీర రచనలో కీళ్ళే లేకపోతే మానవ జాతి కూడా స్థావర జాతిలో ఉండిపోయేది. కీలుకు కీలకస్థానమేగా మరి.

డాక్టర్ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి

తొగలదీసింది.

చీకటితో ప్రకృతంతా ఒక్కసారి భయంగా అరిచింది...

రెండు 'ఆకళ్ళు' కలియబడుతున్నప్పుడే—చూసే ధైర్యం లేని 'భయం' భయం భయంగా విచ్చుకుంటూ — పరుగెత్తి పారి పోయింది....

* * *

చీకటి చీకటితో చచ్చిపోయింది.

తెలివి వీరాలుతున్న ప్రకృతితోకి మళ్ళీ జన సంచారం ప్రారంభమయింది.

"ఏయ్... అక్కడ చూడు..! రోడ్డుకి మధ్యగా ఎవరో పడుకున్నట్టు లేదూ?"

"అవును!.. చూద్దాం రా దగ్గరకు పద!"

"అరె!.. రక్తం... చచ్చిపోయారులా ఉంది."

"అమ్మో! రక్తం చూశావా? వాడి తల పగిలిందో ఏమిటో? రక్తపు చారికలు ఆ ఆడదాని గుండెలమీద! కొట్టుకుని చచ్చారో లేక ఎవరైనా కొట్టి పడేశారో?"

"ఏయ్!.. వెనక్కి జరుగు.. దగ్గిరకు వెళ్ళకు! మన అడుగులు పడ్డాయంటే ఆ తరవాత పోలీసు కుక్కలు మనవెంట పడతాయి!.. ఈ గొడవంతా మన కెందుకు? దూరంగా ఉందాం!"

"నాన్నా! ఈ అమ్మాయి, ఆ అబ్బాయి...పాపం, చచ్చిపోయారు కదూ... ఆ అమ్మాయి నాకు తెలుసు, నాన్నా! పాపం... పిచ్చిది... మాస్కూలు అబ్బాయిలంతా చాలామంది రాళ్ళతో కొడ్తూంటారు, నాన్నా! పాపం... ఎప్పుడూ ఎందుకో ఏడుస్తూంటుంది. తనలో తానే మాట్లాడుకుంటుంది... నవ్వుతుంది కూడా!.. నాన్నా!.... మరే.... ఒకసారి ఆ అమ్మాయి అరిస్తే, నాకు చాలా భయం వేసింది. పిచ్చి వాళ్ళంతా అంతేకదూ!.. మనింటికి బిచ్చానికి వచ్చే పిచ్చి అబ్బాయికంటే, పాపం, ఈ అమ్మాయి ఇంకా పిచ్చిది కదూ, నాన్నా!... పాపం... నిజంగా చచ్చిపోయింది. అంటే ఇంక ఎప్పుడూ అలా అరవదు.... ఏడవదు.... నవ్వదు!... కదు, నాన్నా!... మరి ఆ అబ్బాయి ఆ అమ్మాయి మీద పడిపోయాడేమిటి? కాయి వేశాడేమో?.. అందుకే చచ్చిపోయింది ఆ అమ్మాయి!... కానీ వాడు కూడా చచ్చిపోయా డెందుకు, నాన్నా?"

"ఒక మొగోడూ, ఆ ఆడదీ—ఆకొట్టుకొని, ఒక్క దగ్గర్నే చచ్చిపోయిర్రా?... ఒకళ్ళనొకళ్ళు చంపుకున్నారో.. ఏం కథనో?"

"వ్హాటే పిటీ!.. షి ఈజ డెడ్!....నో....నో... ఆమె చంపబడింది.. ఆడది చచ్చిపోయింది. ప్చ్. లాభంలేదు, సార్.... ఆడదాన్ని చూస్తే చాలు, మగవాడు—'అది పిచ్చిదా, దాని మనసెలా ఉందీ, దాని ఆలోచనేమిటి?'— అని చూస్తే ఆలోచించడు... ప్చ్.... లాభంలేదు... జనానికి సెక్సుని సినిమాలుగా కూడా తీసి చూపించక్కర్లేదు.. అసలు నన్ను అడిగితే కొందరికి సెక్సుని గురించి తెలియకపోయినా ఫరవాలేదు. ఆ ఇన్‌స్టింక్ట్ లేకపోయినా ఫరవాలేదు. యూ నో?.... కొందరి ద్వారా ఇలా ఎక్స్‌ప్రెస్ అవుతుంది.. అటువంటప్పుడు ఫామిలీ ప్లానింగ్ ప్రాబ్లం సాల్వ్ అవుతుందంటాను.... అసలు ఇలాంటి సెక్సుని సినిమాల్లో, పత్రికల్లో ఇంతగా ఎక్స్‌ప్లాయిట్ చేయటం వల్ల కూడా ఇటు వంటి మర్డర్స్ జరుగుతున్నాయి.... సెక్స్ అన గానే ఏదో కుతూహలం...! సినిమాల్లో చూశాం కదా, చేసి చూద్దాం... అనే టెంప్టేషన్ ఇలా జనాన్ని తొలిచేస్తూంది. ప్చ్.... బాడ్.... వెరీ బాడ్.... సార్.....! అసలు మీకో విషయం చెప్పనా? ఈ మధ్య నా స్టూడెంట్ ఒకణ్ణి—'జీవితం ఎలా ఉండాలో' అని అడిగితే, ఏమనేం చెప్పాడో మీరూ ఊహించగలరా?..నో...ఊహించలేరు! 'లైఫీజ సెక్స్' అన్నాడు... మీరు నమ్మలేరేమో కానీ— బట్... ఇటీజ ట్రూ!... ఆ మధ్య ఏదో పత్రిక కవర్ పేజీ మీద 'సెక్స్' అని ఉంటే— 'సెక్సంటే ఏమిటి, తాతయ్యా?' నా మనవడు అడిగితే, అయిదుపదులు దాటిన వాణ్ణి నేనే చెప్ప లేకపోయాను....చూశారా? దట్సుది థింగ్!.... సో.... నేను చెప్పేదేమిటంటే... సింపుల్ సైకాలజీ!.. మనిషిని మరో మనిషి అర్థం చేసుకునేటందుకు తోడ్పడే సైకాలజికల్ స్టడీని నేర్పితే మంచిదంటాను ! లేకపోతే దేశం ఇలా డేడైనే—డిటీరియోరేట్ అయి పోతోందంటే— ఇట్సు టూ బాడ్! అన్ఫార్చునేట్.. ఒక పూర్ మాడ్ లేడీని చూసి మగవాడు తనని తాను నిగ్రహించుకో లేకపోయాడంటే — జనంలో సైకాలజీని గురించి ఎంత తెలుసో, తెలుస్తోంది!...సో, నా టెన్ కంట్రీస్, యూజ సెడ్ యూజ ది వరస్ట్ సెక్సు టు స్టడీ సైకాలజీ! నేను సైకాలజీ సబ్జక్టుగా తీసుకున్న రోజుల్లో సైకాలజిస్టుగా నాకు డిమాండ్ లేదు... బట్... ఇంకా ఎందరో సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులూ—కావాల్సార్. వాళ్ళందరూ కలిసి జనానికి సైకాలజీ నేర్పాలి! కుళ్ళి కృశించిపోతున్న మన మనస్సు కడిగి పారేయాలి! మీరేమంటారు, సార్? అంతేకదూ?"

"ఏదయమ్మా! ఇక్కడాయె—ఎర్రి టోపీవోళ్ళు వస్తున్రు— దూరం జరుగుండ్రి అంతా."

"దూరం! దూరం! మూవ్ ఎసైడ్ 'టూ త్రీ స్టెప్స్'. అక్కడ చాకుతో క్రాస్ మార్కు చెయ్.. అక్కడ — ఆ! అక్కడ కాదయ్యా! ఇటు ఇంకా కొంచెం పక్కన ఆ! .. అక్కడ మరొకటి దట్సరైట్"

"సార్ మీరు ఈ శవాల్ని ఎప్పుడు చూశారో చెప్పగలరా?" కొన్ని క్షణాల తరవాత జనం దగ్గరకు వచ్చి అడిగాడు ఇన్‌స్పెక్టర్.

"అప్పు... ఎక్కడండీ! ఇప్పుడే. నేను వచ్చేసరికే పిల్లందరూ ఉన్నారు. .."

"అమ్మా, కొంచెం నువ్వు చెప్తావా?"

"ఏమో.. నాకే మెరిక? నే నిప్పుడే వచ్చిన."

"హా సెత్తె! అడు యాడ గుడిసెల్ల ఉంటడే, మొన్నటి దినం నేను కల్లు కొంపెండ్లకు పోయి వస్తుంట, గుడుంబకు పోయినవాడు. .. అట్లే సూసిన. వాడే యాడు. శవ తాగుతడు. ఆడోళ్ళ మీద గ్గాడ వస్తడే. .. ఐయూళ పది దినాల కింద మిరపకాయ బజ్జీలమ్మే దాని కూతుర్ని చూసి, మీద చెయ్యి యెయ్యబోయిండంట. .. గంతె. అందరూ కూడికొట్టిన్రు .. ఆడే యాడు. అనికి పిచ్చిది కావల్సొచ్చె'' .. వచ్చినాడు. వచ్చిందే మంచి గయింది .."

"హా యమ్మా! నువ్వు గుర్తు పడతవా, ఆ ల్లిద్దర్లో ఎవర్నయినా?" ఈసారి టూ త్రీ స్టెప్స్ కొంచెం ముందుకు వచ్చి ఆమెను అడిగాడు.

"అమ్మో! నా కవరెవరో తెల్వదు. ఇప్పుడొచ్చే నే నేం చెప్తా?. .."

"చూశార్లండి. ఇంతవరకూ అది పిచ్చిదన్నీ, వాడు ఈ గుడిసెల్లో ఉంటాడని చెప్తున్న వాళ్ళే మేం అడగ్గానే తెలియదనేస్తున్నారు."

"మీరు చెప్పేది మరీ బాగుంది. తెలియ దనకపోతే 'నాకు తెలుసు' అని చెప్పి, పోలీసు కుక్కల్ని ఇళ్ళ చుట్టూ తిప్పించుకుని, కోర్టులో బోను లెక్కి, వాళ్ళు వేసే సవాలక్ష ప్రశ్నలకు ఎవరు జవాబులు చెపుతారండీ?. .."

"ఆగో. ఆ అయ్య ఆఫ్సర్ గుంజుతున్నడే, సచ్చిపోయినోళ్ళ దెందుకో?"

"అదేం దంటవు? మన అయ్య సచ్చిపోతే సచ్చిపోయినాన్నే కూసుండబెట్టి ఆఫ్సరు తీసిచ్చి దివాము వుందండ ఏస్తడేమో. మనింట్ల?"

"అదంటే మనయ్య ముచ్చట కాని. .. ఈడి యూవాళ్ళది, పిచ్చిదాన్ది. ... తాగినోడిది. .. ఆఫ్సరు గుంజితే. .. ఎవరు దండ లేస్తరు మల్ల?"

"ఈ యాంగిల్లో తీసే 'ఆడది' బాగా కనిపించేలా ఉంచి. .. 'పెన్ట్రేట్మెంట్' కిరికికి దగ్గరగా వేస్తే సరిపోతుంది. మా ఎడిటర్ గారికి కూడా తప్పకుండా ఇదే అయిడియా వస్తుంది ఈ ఫోటో చూడగానే! వ్హాట్ గుడ్ అయిడియా? కాపీలు ఎక్స్‌ట్రా పబ్లిష్ చేయించవలసి రావచ్చు" పత్రికా విలేఖరి ఎవరో మురిసిపోతున్నాడు.

* * *

"అరె. రాత్రి నన్ను వాడి బారినుంచి తప్పించినది మనిషిలాగుందే?. .. అదే చోటు. .. అదే చింపిరి జుట్టు. వాడూ వాడే—ఇదే చోట పాపం, ఆ అమ్మాయి చచ్చిపోయింది. బాప్రే. రక్తం. ఆవిడ నన్ను కాపాడింది. లేకపోతే. తాను ఆ పరిస్థితుల్లో ఉండ వలసి వచ్చేదేమో? భగవాన్! ఆ అమ్మాయి పాపం ... ఎంత మిజరబుల్‌గా చచ్చిపోయింది?. .. కుక్క కన్న హీనంగా చచ్చిపోయింది ... తోటి ఆడదైనా, నన్ను కాపాడినందుకు చేతులెత్తి నమస్క రించాలి. పాపం. పిచ్చి మనిషి. .. చచ్చిపోయింది ..." తడిసిన కనురెప్పల మధ్య రెండు కన్నీటి చుక్కలు. గొంతుకీ—గుండెకీ మధ్య సంఘర్షణ పడుతూ, తెల్లని చెంపల్లోకి గడిచిన భయాన్ని కలతతో తలుచుకుంటూ జారి, ఆడదానిలా—ఆడదాని లోని పిరికితనంలా ఇంకిపోతూ దాక్కున్నాయి. ✱